TGTEL/26/A4985

# ఆదాబ్ సైబరాబాద్

ADAAB CYBERABAD

www.adaabcyberabad.com
epaper.adaabcyberabad.com
adaabcyberabad@gmail.com

ఎడిటర్ : బిల్లాల్‌పూర్‌సారా శివ కుమార్ | సంపుటి : 1 | సంచిక : 13 | సోమవారం, జూలై 27, 2026 | పేజీలు - 4 | వెల: 5/-

EDITOR : BILLALPURSARA SHIVA KUMAR | VOLUME : 1 | ISSUE: 13 | 27-07-2026 (MONDAY) | PAGES: 4 | RS : 5/-

## తెలంగాణ అభివృద్ధిలో గేమ్ చేంజర్ కాబోతున్న

# బుల్లెట్ రైలు



సిద్ధిపేట, జులై 26: దేశంలో ఏడు బుల్లెట్ ట్రైన్లలో మూడు తెలంగాణాకు రాబోతున్నాయని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి వెల్లడించారు. ఈ బుల్లెట్ ట్రైన్ల ద్వారా రూ.5 లక్షల కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. తెలంగాణ అభివృద్ధిలో ఈ మూడు బుల్లెట్ ట్రైన్లు గేమ్ చెంజర్ కాబోతున్నాయని వివరించారు. ఆదివారం సిద్ధిపేట జిల్లాలోని కొమురవెల్లి రైల్వేస్టేషన్‌ను పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి మంత్రి కిషన్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ట్రిపుల్ ఆర్‌కు సంబంధించి త్వరలోనే ప్రధాని మోదీ శుభవార్త చెబుతారని చెప్పారు. 2047 నాటికి దేశం 5 ట్రిలియన్ ఎకానమీగా అభివృద్ధి చెందాలనేదే ప్రధాని మోదీ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. 2047 వరకు అభివృద్ధి చెందిన దేశంగా రూపొందించడమే లక్ష్యంగా కేంద్రం పని చేస్తుందని వివరించారు. ప్రయాణికుల రద్దీ సమయాల్లో ఇక్కడి నుంచి అదనపు రైలు నడుపుతామని అన్నారు. ఇది ఓ చారిత్రాత్మక ఘట్టం అని అభివర్ణించారు. రెండేళ్లలో ఈ స్టేషన్ నిర్మించి స్వామి వారి సన్నిధిలో భక్తులకు అంకితం చేస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ నుంచి కేవలం రూ.20తో ఇక్కడికి రావచ్చని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. ప్రస్తుతం రైళ్లు డీజిల్‌తో నడుస్తున్నాయని తెలిపారు. త్వరలో ఈ లైన్‌ను రూ.300 కోట్లతో విద్యుద్దీకరిస్తామని ప్రకటించారు. ఈ రైల్వేస్టేషన్ నుంచి దేవాలయం వరకు షటిల్ సర్వీస్ బస్సులు నడపాలని ప్రభుత్వానికి సూచించారు. ఈ రైల్వేస్టేషన్ వల్ల ఈ ప్రాంతంలోని ప్రజలకు ఎంతో ఉపయోగం అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఏడాది డిసెంబర్ 31 తేదీలోపు సిరిసిల్లకు రైలు సర్వీస్ ప్రారంభిస్తామని ప్రకటించారు.

## తానా ప్రపంచ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో ‘తెలుగు వెలుగు’

తానా (ఉత్తర అమెరికా తెలుగు సంఘం) సాహిత్య విభాగం ‘తానా ప్రపంచ సాహిత్య వేదిక’ ఆధ్వర్యంలో ప్రతి నెలా ఆఖరి ఆదివారం నిర్వహించే సాహిత్య సమావేశాల పరంపరలో నేడు 94వ అంతర్జాతీయ అంతర్జాల దృశ్య సమావేశం జరుగుతోంది. తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు అతిథులను సాదరంగా ఆహ్వానించి సదస్సును ప్రారంభించారు. అక్షర సేద్యంతో తెలుగునాట చెరగని ముద్రవేసిన సాహితీ రుషులను స్ఫూర్తిగా తీసుకొని తెలుగు భాషను సుసంపన్నం చేసుకోవాలని సాహితీ వేత్తలు పిలుపునిచ్చారు. ఉత్తర అమెరికా తెలుగు సంఘం – తానా ఆధ్వర్యంలో ‘నెల నెలా తెలుగు వెలుగు’ పేరిట ప్రతి నెలా ఆఖరి ఆదివారం అంతర్జాతీయ అంతర్జాల దృశ్య సమావేశం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే “ప్రపంచంలోనే వైద్య శాస్త్రానికి ఆద్యుడు – మహర్షి సుశృత” అనే అంశంపై చర్చిస్తున్నారు. తానా ప్రపంచ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో ‘తెలుగు వెలుగు’

## రక్షణ ఉత్పత్తులు, ఎగుమతుల్లో కొత్త

# శిఖరాలకు భారత్



:న్యూ ఢిల్లీ : భారత్ ఒక విశ్వసనీయమైన ప్రపంచ రక్షణ భాగస్వామిగా ఎదుగుతోందని నరేంద్ర మోదీ తెలిపారు. దేశం తన రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేసుకుంటూనే ఉందన్నారు. అలాగే నేడు యావత్ దేశం ‘కార్గిల్ విజయ్ దివస్’ జరుపుకుంటున్న సందర్భంగా కార్గిల్ యుద్ధంలో శత్రువులతో వీరోచితంగా పోరాడిన భారత సైనికులకు ఘన నివాళులు అర్పించారు. 1999లో పాకిస్థాన్‌తో జరిగిన సంఘర్షణలో కఠిన వాతావరణ పరిస్థితులు, శత్రువు నుంచి సవాళ్లు ఎదురైనప్పటికీ దేశ సైనికులు అసాధారణ ధైర్యాన్ని ప్రదర్శించారని కొనియాడారు. కార్గిల్ విజయ్ దివస్ దేశానికే గర్వకారణమని పేర్కొన్నారు. అత్యంత క్లిష్ట పరిస్థితుల్లోనూ సాయుధ దళాలు ప్రదర్శించిన అసాధారణ ధైర్యసాహసాలను కార్గిల్ విజయ్ దివస్ అందరికీ గుర్తుచేస్తుందని అన్నారు. ఆదివారం ప్రసారమైన 136వ ‘మన్ కీ బాత్’ ఎపిసోడ్‌లో మోదీ ఈ మేరకు వ్యాఖ్యానించారు. నేను ఇండోనేసియాలో పర్యటించాను. అప్పుడు బ్రహ్మోస్, ఆస్త్రా క్షిపణుల కోసం ఇండోనేసియాతో ఒక కీలక ఒప్పందం కుదిరింది. భారత్ బ్రహ్మోస్, ఆస్త్రా క్షిపణులను ఇండోనేసియాకు భారత్ సరఫరా చేస్తుంది. దేశ రక్షణ పరికరాలు, సాంకేతికతపై ప్రపంచానికి – నరేంద్ర మోదీ, భారత ప్రధానిఈ నెల (జులై)లో డీఆర్‌డీఓ పినాకా దీర్ఘశ్రేణి గైడెడ్ రాకెట్‌ను విజయవంతంగా పరీక్షించిందని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఈ విజయం వెనుక భారత శాస్త్రవేత్తలు, ఇంజనీర్ల సమష్టి కృషి ఉందని అభిప్రాయపడ్డారు. కేవలం రెండు- మూడు రోజుల క్రితమే డీఆర్‌డీఓ కుశ క్షిపణిని కూడా సక్సెస్‌ఫుల్‌గా పరీక్షించిందని తెలిపారు. కొన్ని రోజుల క్రితం ఐఎన్ఎస్ మహేంద్రగిరిని భారత నౌకాదళంలోకి ప్రవేశపెట్టారని హర్షం వ్యక్తం చేశారు. ఈ ఆధునిక యుద్ధనౌకను దేశంలోనే రూపకల్పన చేసి నిర్మించారని పేర్కొన్నారు. ఈ యుద్ధనౌక తయారీలో 75 శాతానికి పైగా స్వదేశీ పరికరాలను ఉపయోగించారని, ఇది పెరుగుతున్న ‘ఆత్మనిర్భర్ భారత్’ బలానికి ప్రతీక అని అభివర్ణించారు.

## అదృశ్యమైన ముగ్గురు బాలికలు..

# చివరికి కథ సుఖాంతం.




హైదరాబాద్: దోమలగూడ ప్రాంతానికి చెందిన ముగ్గురు బాలికల అదృశ్యం కేసులో సికింద్రాబాద్ పోలీసులు కీలక పురోగతి సాధించారు. ముగ్గురు చిన్నారులు ఛత్తీస్‌గఢ్‌లో ఉన్నట్లు గుర్తించి వారిని చాకచక్యంగా కాపాడారు. అనం తరం హైదరాబాద్‌లోని ఓ సఖీ సెంటర్‌కు తరలించి వైద్య పరీక్షలు చేయిస్తున్నారు. తల్లిదండ్రులు తరచూ గొడవల పడటంతోనే బాలికలు ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను సికింద్రాబాద్ డీసీపీ రక్షిత కృష్ణమూర్తి వెల్లడించారు. సికింద్రాబాద్ డీసీపీ రక్షిత కృష్ణమూర్తి మాట్లాడుతూ.. ఈ నెల 19న దోమలగూడకు చెందిన ముగ్గురు బాలికలు అదృశ్యమయ్యారు. వారి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని తెలిపారు. ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టామని చెప్పారు. దర్యాప్తులో భాగంగా సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించి బాలికల కదలికలను గుర్తించినట్లు వెల్లడించారు. హిమాయత్‌నగర్‌లో ఆ రోజు తెల్లవారుజామున 2 గంటలకు ఆటో ఎక్కి కాచిగూడకు చేరుకున్న బాలికలు.. అక్కడి నుంచి మరో ఆటోలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ గేట్ నంబర్-8 వద్దకు వెళ్లారని తెలిపారు. అనంతరం 6వ ప్లాట్‌ఫామ్‌పై సుమారు 10 నిమిషాల పాటు ఉన్నారని పేర్కొన్నారు. ఆ తర్వాత రైల్వే ట్రాక్ దాటి జేమ్స్ స్ట్రీట్ వైపు వెళ్లి లోకల్ రైలులో ప్రయాణించినట్లు సీసీటీవీ ఫుటేజీల ద్వారా గుర్తించామని డీసీపీ చెప్పారు.

## ప్రతిపక్షాలు చెప్పింది వినడం


# అలవాటు చేసుకోవాలి:



హైదరాబాద్, జులై 26: దేశంలో ప్రధాని నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా పోరాటం మొదలైందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. దేశం మారుతోంది.. ప్రతిపక్షాలు చెప్పింది వినడం కూడా అలవాటు చేసుకోవాలని ప్రధాని మోదీకి ఆయన హితవు పలికారు. ఆదివారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. నిన్న ఢిల్లీలో నరేంద్ర మోదీ, భారత ప్రభుత్వం ఓడిపోయిందని చెప్పారు. ప్రధాని మోదీకి ఈ ఓటమి మొదటిది కాదని.. రెండోదని గుర్తు చేశారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్‌కు తాకట్టుపెట్టే నల్ల చట్టాలు తెచ్చే ప్రయత్నం మోదీ చేశారని విమర్శించారు. ఈ చట్టాలు వాపస్ తీసుకుని రైతుల కు క్షమాపణ చెప్పాలని గతంలో రాహుల్ గాంధీ డిమాండ్ చేశారని అన్నారు. రైతుల పోరాటంతో ఆ నల్ల చట్టాలను వెనక్కి తీసుకుని రైతులకు ప్రధాని మోదీ క్షమాపణ చెప్పారని గుర్తు చేశారు. ఇలా ప్రధాని మోదీని రైతులు మొదటిసారి ఓడించారని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ కొంచెమైనా గుణపాఠం నేర్చుకుని ఉంటారని తామంతా భావించామని అన్నారు. తద్వారా పార్లమెంట్‌లో చర్చకు ప్రతిపక్షాలకు అవకాశం ఇస్తారని అనుకున్నామన్నారు. సీబీఎస్ఈ (జదీూజు), నీట్ (చీజుజు) పరీక్షల నిర్వహణలో కేంద్రం విఫలమైందని తెలంగాణ సీఎం విమర్శించారు. ఈ అంశంలో విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని.. పేపర్ లీక్ దోషులను జైలుకు పంపాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కోరితే వినలేదని తెలిపారు. దీనిపై ప్రశ్నిస్తే సీబీఐ, ఈడీ చేత బెదిరించే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ దేశ యువత తమ సత్తా చూపించారని హర్షం వ్యక్తం చేశారు. దీంతో ప్రధాని మోదీని వారు ఓడించారని వివరించారు. యువ శక్తి దెబ్బకు ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారని పేర్కొన్నారు. దీంతో ఆయన రాజీనామా డిమాండ్ నెరవేరిందని తెలిపారు. కానీ మూడు డిమాండ్లు ఇంకా మిగిలే ఉన్నాయని గుర్తు చేశారు. యువత లేకుండా మీరు చెప్పే సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ సాధ్యం కాదని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. రాజకీయాల్లో యువకుల ప్రాధాన్యం ఎందుకు లేదని ఈ సందర్భంగా ప్రధాని మోదీని ఆయన సూటిగా ప్రశ్నించారు. యువకులు సడక్ వదిలి, సంసద్ (పార్లమెంట్)కు రావాల్సిన అవసరం ఉందని అన్నారు. యువకులు 21 ఏళ్లకే చట్టసభలకు వచ్చేలా చట్టంలో మార్పులు తీసుకురావాలని ఆయనకు సీఎం రేవంత్ సూచించారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 61వ రాజ్యాంగ సవరణ ద్వారా18 ఏళ్లకే ఓటు వేసే అవకాశం కల్పించారని గుర్తు చేశారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు స్థానిక సంస్థల్లో పోటీ అర్హత వయస్సు 21 ఏళ్లకు తగ్గించారని వివరించారు. అలాగే అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అర్హత వయస్సు 21 ఏళ్లకు తగ్గించాలని ప్రధాని మోదీకి సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. శాసన మండలి (కౌన్సిల్)తోపాటు రాజ్యసభకు 25 ఏళ్లు ఉండేలా చట్ట సవరణ చేయాలని స్పష్టం చేశారు. ఆగస్టులో తెలంగాణ అసెంబ్లీ, శాసన మండలి ఉమ్మడి సమావేశాలు నిర్వహిస్తామని అన్నారు. వీటి వేదికగా చట్టసభలకు పోటీ చేసే వయస్సును కుదించే అంశంపై చర్చిస్తామన్నారు. దీనిపై అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి బిల్లు పంపిస్తామని తెలిపారు.

## ధరణి పోర్టల్ సర్కార్

# సంచలన నిర్ణయం




హైదరాబాద్, జులై 26:

ధరణి పోర్టల్ వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పోర్టల్ అమలు, టెండర్ ప్రక్రియ, డేటా భద్రత తదితర అంశాలపై సమగ్ర విచారణ నిర్వహించేందుకు డీజీ చారు సిన్హా నేతృత్వంలో ఏడుగురు సభ్యులతో కూడిన స్పెషల్ ఎంక్వైరీ టీమ్ ను ఏర్పాటు చేసింది. ధరణి పోర్టల్ రూపకల్పన నుంచి అమలు వరకు జరిగిన అన్ని ప్రక్రియలను ఈ బృందం క్షుణ్ణంగా పరిశీలించనుంది. ముఖ్యంగా టెండర్ ప్రక్రియలో నిబంధనలు పాటించారా, వెండర్ ఎంపికలో ఏవైనా అక్రమాలు జరిగాయా అనే అంశాలపై లోతుగా విచారణ చేపట్టనుంది. అలాగే పోర్టల్‌లో భూముల వివరాల డేటా భద్రత, వ్యక్తిగత సమాచార గోప్యతకు సంబంధించిన ఉల్లంఘనలు జరిగాయా అనే కోణంలో కూడా ఆరా తీయనుంది. పోర్టల్ డిజైన్, సాంకేతిక లోపాలు, వాటి వల్ల ప్రజలకు లేదా ప్రభుత్వానికి ఎదురైన సమస్యలను కూడా పరిశీలించనుంది. అనధికార లావాదేవీలు, రెవెన్యూ నష్టానికి దారితీసిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్న ఎస్ఈటీ, ఈ వ్యవహారంలో విదేశీ సంస్థల ప్రమేయం ఉందా అనే కోణాన్ని కూడా పరిశీలించనుంది. విచారణలో వెలుగులోకి వచ్చే అంశాల ఆధారంగా బాధ్యులపై నివేదిక సమర్పించనుంది. అవసరమైతే మధ్యంతర నివేదికలను కూడా అందజేస్తామని ప్రభుత్వం పేర్కొంది. ధరణి పోర్టల్‌కు సంబంధించిన వివాదాల నేపథ్యంలో ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రత్యేక విచారణకు రాష్ట్రవ్యాప్తంగా ప్రాధాన్యత ఏర్పడింది.

# గొడ్డలి పార్టీ ట్రాప్‌లో పడొద్దు



అమరావతి: కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు రేపటి నుంచి 45 రోజుల పాటు ఇంటింటి ప్రచార కార్యక్రమం చేపట్టాలని పార్టీ నేతలకు సీఎం చంద్రబాబు సూచించారు. పార్టీ ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో ప్రజలు కూటమికి చారిత్రాత్మక విజయాన్ని అందించారని గుర్తు చేశారు. 94 శాతం స్ట్రైక్ రేట్, 57 శాతం ఓట్లతో విజయం సాధించామని, గత ప్రభుత్వ విధానాల కారణంగానే అప్పటి అధికార పార్టీ 151 సీట్ల నుంచి 11 సీట్లకు పరిమితమైందని వ్యాఖ్యానించారు. టీడీపీతో పాటు కూటమి పార్టీల సమిష్టి పోరాటం, ఎన్నికల వ్యూహాల ఫలితంగానే ఈ విజయం సాధ్యమైందన్నారు. ప్రస్తుతం ప్రజలకు ఉపయోగపడేలా పాలన సాగిస్తున్నామని, ప్రజాభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటూ నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అన్ని స్థానాల్లో కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి నాయకుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బూత్ కన్వీనర్లు, పార్టీ కమిటీలు, ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా పనిచేయాలని, కష్టంతో కాకుండా ఇష్టంతో పని చేస్తూ ప్రజలు, కార్యకర్తలతో ఎప్పుడూ సన్నిహితంగా ఉండాలని సూచించారు.

## పెద్ది సుదర్శన్ రెడ్డికి

# గుండెపోటు



హనుమకొండ: నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి తీవ్ర అస్వస్థ తకు గుర య్యారు. హనుమకొండలోని తన నివాసంలో ఈ ఉదయం గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు స్థానిక రోహిణి ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం సుదర్శన్ రెడ్డి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న కేటీఆర్, హరీశ్ రావు, బీఆర్ఎస్ నేతలు వరంగల్ బయల్దేరారు. రోహిణి వైద్యులతో మాజీ మంత్రి హరీశ్ రావు ఫోన్?లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రస్తుతం పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. వదంతులు అవాస్తవం : పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆరోగ్య స్థితిని రోహిణి ఆస్పత్రి వైద్యులు వెల్లడించారు. ఆయన ఉదయం గుండెపోటుతో ఆస్పత్రిలో చేరారని, వారు మరణించినట్లు వచ్చిన వదంతులు నిజం కాదన్నారు. గుండెపోటు రావడంతో అస్వస్థతకు గురైనట్లు తెలిపారు. ప్రస్తుతం అన్ని రకాల మెడికల్ టెస్టులు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై బులిటెన్ విడుదల చేస్తామన్నారు.

సోమవారం,
జూలై 27, 2026
TGTEL/26/A4985
ఆదాబ్ సైబరాబాద్
ADAAB CYBERABAD



# బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా ఆశంగారి సురేష్ నియామకం



**ఆదాబ్ సైబరాబాద్, ఆల్విన్ కాలని :** ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా ఆశంగారి సురేష్‌ను నియమిస్తూ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు చిన్న గాలోల్ల రాజు నియామక పత్రాన్ని విడుదల చేశారు.

ఈ సందర్భంగా ఆశంగారి సురేష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఎస్సీ మోర్చా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను పూర్తిస్థాయిలో నిర్వర్తిస్తూ డివిజన్‌లోని దళితులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు.ఎస్సీ వర్గాలకు ఎలాంటి సమస్య వచ్చినా ముందుండి పోరాడుతానని ఆయన హామీ ఇచ్చారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేసే నాయకత్వంలో పనిచేయడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల విజయానికి పార్టీ శ్రేణులతో కలిసి కృషి చేస్తామని ఆశంగారి సురేష్ తెలిపారు.

# లోకల్ బాడీ ఎన్నికల్లో మైనార్టీలకు ప్రాధాన్యం కల్పించాలి

**– షాబాద్ సోషల్ మీడియా అధ్యక్షుడు సమీర్**



**ఆదాబ్ సైబరాబాద్, షాబాద్ :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన మైనార్టీ నాయకులు, కార్యకర్తలకు తగిన ప్రాధాన్యం కల్పించాలని షాబాద్ సోషల్ మీడియా అధ్యక్షుడు సమీర్ పార్టీ అధిష్ఠానాన్ని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జనరల్, బీసీ రిజర్వేషన్ స్థానాల్లో అర్హత, సేవాభావం కలిగిన మైనార్టీ అభ్యర్థులకు కూడా పోటీ చేసే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేసిన మైనార్టీల సేవలను గుర్తించి, స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికి సముచిత ప్రాతినిధ్యం కల్పిస్తే పార్టీ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.మైనార్టీల ఆకాంక్షలను పార్టీ అధిష్ఠానం సానుకూలంగా పరిగణించి, లోకల్ బాడీ ఎన్నికల్లో వారికి తగిన అవకాశాలు కల్పించాలని సమీర్ కోరారు. ఇది పార్టీపై మైనార్టీల విశ్వాసాన్ని మరింత పెంచుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# మల్కాజ్‌గిరిలో బీఆర్ఎస్‌లోకి భారీగా యువత చేరికలు



- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో గులాబీ కండువా

**ఆదాబ్ సైబరాబాద్ , మల్కాజ్‌గిరి:** మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో భారీగా యువత చేరారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో సైనిక్‌పురి, నేరేడ్మెట్, వెంకటాపురం డివిజన్లకు చెందిన పలువురు యువకులు, వివిధ పార్టీల నాయకులు గులాబీ కండువా కప్పుకుని పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై విశ్వాసంతో యువత బీఆర్ఎస్‌లో చేరడం సంతోష కరమన్నారు. యువత భాగస్వామ్యంతో పార్టీ మరింత బలోపేతం అవుతుందని, నియోజకవర్గ అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, బీఆర్ఎస్ నాయకులు బద్దం పరుశు రాం రెడ్డి, జేఏసీ వెంకన్న, జీకే హనుమంతరావు, చంద్రమౌళి, శేఖర్ గౌడ్, శివ గౌడ్, మారేడి రాజశేఖర్ రెడ్డి, పంజా శ్రీకాంత్ యాదవ్, సర్వేష్ తదితర నాయకులు, మహిళలు, యువత, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్గిల్ వీరుడికి ఎమ్మెల్యే నివాళి






**ఆదాబ్ సైబరాబాద్ , మల్కాజ్‌గిరి:** కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా బొల్లారం మార్కెట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొని, అమరవీరుడు లాన్స్ నాయక్ ఎం.వై. రామచందర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని సందర్శించి రక్తదాతలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. రక్తదానం గొప్ప మానవతా సేవ అని, యువత స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం అమరవీరుడు రామచందర్ సతీ మణి దివ్యతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి, వీరజవాన్ల త్యాగాలను దేశం ఎన్నటికీ మరువదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, అమరవీరుడి కుటుంబ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# కైతలపూర్ పెద్దమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం

**– పాల్గొన్న నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్**



**ఆదాబ్ సైబరాబాద్, కూకట్‌పల్లి:** కైతలపూర్ పెద్దమ్మ తల్లి (ఎల్లమ్మ తల్లి) దేవాలయంలో ఘనంగా నిర్వహించిన అమ్మవారి కళ్యాణ మహోత్సవంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ బండి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యుడు శ్రీ సంతోష్ ఆహ్వానం మేరకు ఆయన ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న బండి రమేష్ ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. తెలంగాణలో శాంతి, సామరస్యం నెలకొని ప్రతి కుటుంబం సంతోషంగా జీవించాలని అమ్మవారిని వేడుకున్నారు.అనంతరం కళ్యాణ మహోత్సవంలో మాట్లాడిన బండి రమేష్, ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, సాంస్కృతిక విలువలను పెంపొందిస్తాయని అన్నారు. ఆలయాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని పేర్కొంటూ, ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, కైతలపూర్ డివిజన్ అధ్యక్షులు శంకర్, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు రాజేష్, అరవింద్, అశోక్, బి బ్లాక్ అధ్యక్షురాలు సంధ్య, శ్రావణ్, కామినేని, వాసు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# షాద్ నగర్ చౌరస్తా రోడ్డు వెడల్పు ఎంత అవసరమో

**– భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం కూడా అంతే ముఖ్యం**



**ఆదాబ్ సైబరాబాద్ షాద్ నగర్ జులై26:** షాద్ నగర్ మున్సిపాలిటీ ముఖ్య కూడలికి అంబేద్కర్ చౌరస్తా అని నామకరణంతో పాటు ఆయన విగ్రహం కూడా చౌరస్తా సెంటర్ లో ఏర్పాటు చేస్తామన్న అధికారులకు మరి ముఖ్యంగా షాద్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే వీరపల్లి శంకర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూటిఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపాగ జంగయ్య మాదిగ మాట్లాడుతూ.షాద్ నగర్ చౌరస్తా విస్తరణ అభివృద్ధి కోసం గత బీఆర్ ఎస్ ప్రభుత్వంలోనే మంజూరు అయినప్పటికీ ఓట్ల కోసం రోడ్డు విస్తరణతో పాటు చటాన్ పల్లి రైల్వే బ్రిడ్జి పనులు చేయలేదని గుర్తు చేశారు.కాని షాద్ నగర్ మున్సిపాలిటీ అభివృద్ధి తన ధ్యేయంగా అనుకోని రాజకీయాలు వస్తూ ఉంటాయి పోతూ ఉంటాయి కానీ మనం చేసే పనులు శాశ్వతంగా ప్రజల గుండెల్లో ఉంటాయన్న ఉద్దేశంతో ధైర్యం చేసి రోడ్డు విస్తరణ పనులు చేపట్టిన ఘనత ఎమ్మెల్యే వీరపల్లి శంకరన్నకే దక్కుతుందని తెలియజేస్తూ రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే ఎమ్మెల్యేగా వివిధ హోదాలో ఉన్ననాన్న కృతజ్ఞతోనే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ (కాన్స) విగ్రహాన్ని రోడ్డు విస్తరణ ముందు రోడ్డు విస్తరణ అనంతరం షాద్ నగర్ మున్సిపాలిటీ చౌరస్తా సర్కిల్ మద్యన ఏర్పాటు చేస్తాడన్న నమ్మకం ఉందని సింగపాగ జంగయ్య మాదిగ అభిప్రాయపడ్డారు. కాని షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోనీ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్దకు ఇప్పుడు వెళ్లవద్దని హైదరాబాద్ రోడ్డు సైడు నుండి, మహబుబ్ నగర్ రోడ్డు సైడు నుండి పరిగి రోడ్డు సైడు నుండి షాద్ నగర్ మున్సిపాలిటీ వరకు ఉన్న అన్ని నిర్మాణ పనులు పూర్తిగా తీసిన తర్వాత కొత్త రోడ్డు పనులు ప్రారంభం అయిన తర్వాతనే అంబేద్కర్ విగ్రహం వద్దకు రాగలరని మనవి.

# నర్సప్పగూడ కురుమ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

- కురుమ సంఘం నూతన అధ్యక్షులుగా కట్న శ్రీనివాస్
- యూత్ అధ్యక్షులు గా జంగిలి శ్రీశైలం



**ఆదాబ్ సైబరాబాద్, షాద్ నగర్ :** నర్సప్పగూడ కురుమ సంఘం నూతన కార్యవర్గాన్ని గ్రామ కుల పెద్దల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడిగా కట్న శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడిగా జెల్ల శంకరయ్య, ఉపాధ్యక్షుడిగా జంగిలి సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా గోవిందు యోగేష్, కోశాధికారిగా అల్లి గోపాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అదేవిధంగా కురుమ యూత్ సంఘం అధ్యక్షుడిగా జంగిలి శ్రీశైలం, ఉపాధ్యక్షుడిగా చెట్టుపల్లి శివ, ప్రధాన కార్యదర్శిగా కట్న రమేష్, కోశాధికారిగా బంగారు రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు తమపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న కుల పెద్దలకు, సంఘ సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కురుమ సంఘం అభివృద్ధి, సమాజ ఐక్యత, యువత సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తామని వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కుల పెద్దలు, జెల్ల శంకరయ్య జంగిలి కుమార్ గోవిందు శేఖర్ మాజీ ఉప సర్పంచ్
కట్న శేఖర్ ఆలూరి సాయిలు జంగిలి నరసింహ ఎత్తిన బీరప్ప అల్లి గోపాల్ గోవిందు ఆంజనేలు గోవిందు రాజు జంగిలి యాదయ్య జంగిలి మల్లయ్య కట్న బాలరాజు జంగిలి శేఖర్ జంగిలి మల్లేష్ కట్న షమానిల.సంఘ సభ్యులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు శు

# డంపింగ్ యార్డ్ ఎత్తివేతే శాశ్వత పరిష్కారం

- అవగాహన సదస్సులో ప్రభుత్వాలు, రాంకి సంస్థ తీరుపై వక్తల విమర్శలు



**ఆదాబ్ సైబరాబాద్ , జవహర్‌నగర్ :** డంపింగ్ యార్డ్ ఎత్తివేత పోరాట కమిటీ చైర్మన్ షేక్ షావలి, కన్వీనర్ ఉమా మహేష్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన డంపింగ్ యార్డ్ ఎత్తివేత అవగాహన సదస్సులో వక్తలు జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ సమస్యపై గత, ప్రస్తుత ప్రభుత్వాల తీరును తీవ్రంగా విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు కాకపోవడంతో సమస్య రోజురోజుకూ మరింత తీవ్రమవుతోందని ఆరోపించారు. జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ వల్ల పరిసర ప్రాంతాల్లో వాయు, నీరు, నేల కాలుష్యం పెరిగి ప్రజలు శ్వాసకోశ, చర్మ, ఇతర ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రజల జీవించే హక్కును పరిరక్షించాల్సిన ప్రభుత్వాలు సమస్య పరిష్కారంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. రాంకి సంస్థ డంపింగ్ యార్డ్ నిర్వహణలో పర్యావరణ పరిరక్షణ ప్రమాణాలను సమర్థంగా అమలు చేయడంలో విఫలమైందని, శాస్త్రీయ విధానంలో వ్యర్థాల నిర్వహణ జరగకపోవడంతో కాలుష్యం మరింత పెరుగుతోందని వక్తలు ఆరోపించారు. ప్రజల ఆరోగ్యం కంటే నిర్వహణకే ప్రాధాన్యం ఇస్తున్నారని మండిపడ్డారు.డంపింగ్ యార్డ్‌ను వెంటనే ఎత్తివేసి బాధిత ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం చూపాలని, కాలుష్య ప్రభావిత ప్రజలకు వైద్య సదుపాయాలు, తాగునీరు, పునరావాసం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల సమస్య పరిష్కారం అయ్యే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పర్యావరణ వేత్త డాక్టర్ కె. బాబు రావు, అరుణోదయ సాంస్కృతిక జాతీయ నాయకురాలు విమలక్క, ప్రొఫెసర్ కాశీం, వజ్రేష్ యాదవ్, మేడ్చల్ డీసీసీ అధ్యక్షుడు, మాజీ మేయర్ మేకల కావ్య, మల్లెపూల శ్రీకాంత్, శంకర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు, కళాకారుడు వెంకట చారి వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షులు, ప్రజా సంఘాల నాయకులు, డంపింగ్ యార్డ్ ఎత్తివేత పోరాట కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# లయన్స్ ఇంటర్నేషనల్ 320-బి జిల్లా సేవలు అభినందనీయం

- పీఐడీ లయన్ డా. ఘట్టమనేని బాబురావు
- 320-బి జిల్లా నూతన కమిటీ బాధ్యతల స్వీకారం
- జిల్లా గవర్నర్: శైలజా నాయర్
- ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్: అవంతి రెడ్డి
- సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్: చల్లా శ్రీనివాస్ రెడ్డి





**ఆదాబ్ సైబరాబాద్, కొంపల్లి:** లయన్స్ ఇంటర్నేషనల్ 320-బి జిల్లా చేపడుతున్న సేవా కార్యక్రమాలు అన్ని లయన్స్ క్లబ్బులకు ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాయని పీఐడీ లయన్ డాక్టర్ ఘట్టమనేని బాబురావు అన్నారు.కొంపల్లిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన 320-బి జిల్లా 11వ క్యాబినెట్ ఇన్‌స్టాలేషన్ కార్యక్రమంలో నూతన జిల్లా గవర్నర్‌గా శైలజా నాయర్, ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్‌గా అవంతి రెడ్డి, సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్‌గా చల్లా శ్రీనివాస్ రెడ్డితో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులు పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పీఐడీ లయన్ డాక్టర్ ఘట్టమనేని బాబురావు మాట్లాడుతూ, జిల్లా గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన శైలజా నాయర్ సేవాభావం, పట్టుదల కలిగిన నాయకురాలని కొనియాడారు. ఆమె నాయకత్వంలో జిల్లాలోని అన్ని లయన్స్ క్లబ్బులు మరింత చురుకుగా సేవా కార్యక్రమాలను విస్తరించి సమాజానికి విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా నేత్రదానం ఆవశ్యకతపై అవగాహన కల్పించే ప్రత్యేక పోస్టర్‌ను ఆవిష్కరించారు.కార్యక్రమంలో ఇన్‌స్టాలేషన్ చైర్మన్ హాలోక్ కుమార్ జా, మాజీ జిల్లా గవర్నర్లు సెల్వ సాయిరాం రాజు, రాజేంద్ర ప్రసాద్, ఎస్.ఎన్. రెడ్డి, దీపక్ భట్టాచార్య, విద్యాసాగర్ రావు, విజయ్ కుమార్ శెట్టి, మోహన్ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ హేమల్ కన్విద్‌తో పాటు పలువురు లయన్స్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# మూగజీవుల పట్ల మానవత్వం చాటిన విద్యార్థులు

- బ్రీత్ అనిమల్ షెల్టర్‌లో సేవా కార్యక్రమం..
- జంతు సంక్షేమంపై అవగాహన
- మూగజీవుల పట్ల ప్రేమను చాటిన ఐబీఎస్ విద్యార్థులు
- జంతువులకు ఆహారం, ఆప్యాయత.. సేవా కార్యక్రమంలో విద్యార్థుల భాగస్వామ్యం



**ఆదాబ్ సైబరాబాద్, శంకర్ పల్లి :-** హైదరాబాద్‌లోని ఐబీఎస్‌కు చెందిన సెంటర్ ఫర్ ఉమెన్ డెవలప్‌మెంట్ (సీడబ్ల్యూడీ), క్లబ్ ఆయినా సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం దుండిగల్ మండలం బౌరంపేట్‌లోని బ్రీత్ అనిమల్ షెల్టర్లో సేవా కార్యక్రమం నిర్వహించారు. టీమ్ న్యూస్‌వైర్, ఐఎఫ్‌హెచ్‌ఈ బ్లూస్, క్లబ్ నజారియా సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థి వాలంటీర్లు నిరాశ్రయ, గాయపడిన జంతువులకు ఆహారం అందించి, వాటి సంరక్షణలో పాల్గొన్నారు. షెల్టర్‌లో గాయపడిన, విడిచిపెట్టబడిన జంతువులకు అందిస్తున్న వైద్య సేవలు, పునరావాసం, సంరక్షణ విధానాలను విద్యార్థులు ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రతి జంతువు వెనుక ఉన్న కథలను తెలుసుకుని భావోద్వేగానికి లోనయ్యారు. జంతువులతో ఆప్యాయంగా గడపడంతో పాటు షెల్టర్ సిబ్బందికి అవసరమైన పనుల్లో సహకరించారు. ఈ సందర్భంగా షెల్టర్ నిర్వాహకులు బాధ్యతాయుతమైన పెంపుడు జంతువుల సంరక్షణ, జంతు సంక్షేమం, కొనుగోలు చేయడం కంటే రక్షించబడిన జంతువులను దత్తత తీసుకోవడం యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. చిన్న దయా చర్యలు కూడా మూగజీవుల జీవితాల్లో పెద్ద మార్పును తీసుకురాగలవని విద్యార్థులు పేర్కొన్నారు. కార్యక్రమ సమన్వయ బాధ్యతలను శరణ్య, వినీత, కీర్తి, యద్నేశ్, దిశ, కబీర్, అక్షుణ్, సుష్మ, స్నేహ తదితరులు నిర్వహించగా, సీడబ్ల్యూడీ, క్లబ్ ఆయినా, టీమ్ న్యూస్‌వైర్, ఐఎఫ్‌హెచ్‌ఈ బ్లూస్ జూనియర్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రేమ, కరుణ, సామాజిక బాధ్యతతో కూడిన సేవా భావాన్ని సమాజానికి చాటిచెప్పారు.

# కుషాయిగూడలో స్వంత నిధులతో చేయి పంపు బోరింగ్ ఏర్పాటు



**ఆదాబ్ సైబరాబాద్ , కుషాయిగూడ:** కుషాయిగూడలో తీవ్ర నీటి ఎద్దడి నేపథ్యంలో వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, సామాజిక కార్యకర్త పనగట్ల చక్రపాణి గౌడ్ స్వంత నిధులతో చేయి పంపు బోరింగ్ ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతులు ఇచ్చినా సమస్య పరిష్కారం కాకపోవడంతో సామాజిక బాధ్యతగా ఈ సేవా కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. తొలి ఏకాదశి సందర్భంగా బోరింగ్‌ను ప్రజలకు అంకితం చేశారు. నీటి కోసం ప్రజలు పడుతున్న ఇబ్బందులను చూసి ఈ నిర్ణయం తీసుకున్నానని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు రాగుల వాసుదేవ ముదిరాజ్, చల్లా ప్రభాకర్, కొడకండ్ల యాదయ్య, సల్ల వెంకటేష్, పండాల గణేష్ గౌడ్, నాలచెరువుల జనార్దన్, పిట్ల రాజు ముదిరాజ్‌తో పాటు స్థానిక పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

# ఫ్లై ఓవర్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఎంపీ కి వినతి



**ఆదాబ్ సైబరాబాద్,మేడ్చల్:**మేడ్చల్ చీఎ- 44 పై నిలిచిపోయిన ఫ్లై ఓవర్ పనులను వెంటనే పునః ప్రారంభించి, మేడ్చల్ చెక్‌పోస్ట్ నుంచి అత్వెల్లి వరకు గుంతలమయమైన జాతీయ రహదారిని పునర్నిర్మించాలని కోరుతూ మాజీ కౌన్సిలర్ ఉమా నాగరాజు ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ నాయకులు మల్కాజిరిగి ఎంపీ ఈటెల రాజేందర్ కు వినతిపత్రం అందజేశారు.రోడ్డు దుఃస్థితితో ప్రమాదాలు, ప్రాణనష్టాలు పెరుగుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు ముదిరాజ్, లాయక్ అలీ, బాలరాజ్,బాల మల్లేష్ యాదవ్, మహేందర్ లు పాల్గొన్నారు.

# నోటి పూతలు అసలు ఎందుకు వస్తాయి.. తగ్గాలంటే ఏం చేయాలి..?



నోటి పూతలు (మౌత్ అల్సర్లు) జీవితంలో ఏదో ఒక సమయంలో చాలా మందికి వచ్చే సాధారణ సమస్య. చెంపల లోపలి భాగం, పెదవులు, చిగుళ్ల లేదా నాలుకపై చిన్న చిన్న పుండ్లుగా కనిపించే ఇవి.. తినడం, తాగడం, మాట్లాడడం వంటి రోజువారీ పనులను కూడా ఇబ్బందిగా మారుస్తాయి. అప్పుడప్పుడు వచ్చే నోటి పూతలు సాధారణంగా వారం లేదా రెండు వారాల్లో తగ్గిపోతాయి. అయితే తరచూ వస్తుంటే అది శరీరంలో ఏదైనా అంతర్లీన ఆరోగ్య సమస్యకు సంకేతం అయ్యే అవకాశాలు ఉంటాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తరచూ నోటి పూతలు రావడానికి ప్రధాన కారణాల్లో పోషకాహార లోపం ఒకటి. ముఖ్యంగా ఐరన్, విటమిన్ బి12, ఫోలిక్ యాసిడ్, జింక్ వంటి పోషకాల కొరత వల్ల నోటి లోపలి పొర బలహీనపడి పూతలు వచ్చే ప్రమాదం పెరుగుతుంది.

# 217వ వారం జ్ఞానమాల కార్యక్రమం నిర్వహణ




**ఆదాబ్ సైబరాబాద్ , కాప్రా:** కాప్రా మండల్ జమ్మిగడ్డ బీజేఆర్ కాలనీలో జ్ఞానమాల టీం ఆధ్వర్యంలో 217వ వారం జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం సమాజంలో సమానత్వం, విద్య, సామాజిక చైతన్యాన్ని పెంపొందించే మహనీయుల ఆశయాలను ప్రజలు ఆచరించాలని పిలుపునిచ్చారు. వారి బాటలో నడుస్తూ సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగించాలని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో జ్ఞానమాల టీం సభ్యులు ఎన్. సతీష్ బాబు, ఎస్.ఎ. రహీం, నర్సింహ్మా చారి, రవి నాయక్, దయానంద్, లక్ష్మీనారాయణ, నగేష్, రాము పాల్గొన్నారు. కార్యక్రమాన్ని జ్ఞానమాల టీం ఆర్గనైజర్ తాడూరి గగన్ కుమార్ సమన్వయం చేశారు.

# క్షేత్ర--2 బ్రోచర్ ఘనంగా ఆవిష్కరణ

- ఖమ్మంలో ఇండో క్వాతర్
- శ్రీ జయ విలాసిని దెవలపర్స్
- కొత్త అధ్యాయం.





**ఆదాబ్ హైదరాబాద్,ఖమ్మం :**ఖమ్మం నగరానికి సమీపంలోని తనికెళ్ల గ్రామంలో, కలెక్టరేట్‌కు చేరువలో ఉన్న ఇండో క్వాతర్ మరియు శ్రీ జయ విలాసిని దెవలపర్స్ సంయుక్త ఆధ్వర్యంలో క్షేత్ర--2 బ్రోచర్ లాంచింగ్ కార్యక్రమం ఘనంగా జరిగింది.
ఈ కార్యక్రమానికి ఇండో క్వాతర్ వ్యవస్థాపకులు పోలిశెట్టి గిరి, శ్రీ జయ విలాసిని దెవలపర్స్ వ్యవస్థాపకులు కుంచపు రాంబాబు ముఖ్య అతిథులుగా హాజరై బ్రోచర్‌ను ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇండో క్వాతర్ ప్రాజెక్టులను శ్రీ జయ విలాసిని దెవలపర్స్ టేక్‌ఓవర్ చేయడం ద్వారా రెండు సంస్థలు కలిసి ఖమ్మం రియల్ ఎస్టేట్ రంగంలో నూతన ప్రమాణాలను నెలకొల్పేలా ముందుకు సాగుతున్నాయని తెలిపారు.అత్యుత్తమ మౌలిక సదుపాయాలు, ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి, నాణ్యమైన నిర్మాణంతో పాటు సామాన్యులకు అందుబాటు ధరల్లో ప్లాట్లను అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఖమ్మం అభివృద్ధికి తోడ్పడే విధంగా వినూత్న ప్రాజెక్టులతో ముందుకు వస్తామని, వినియోగదారుల విశ్వాసాన్ని నిలబెట్టేలా సేవలందిస్తామని సంస్థ ప్రతినిధులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఇండో క్వాతర్ మరియు శ్రీ జయ విలాసిని దెవలపర్స్ డైరెక్టర్లు, మార్కెటింగ్ మేనేజర్లు, కస్టమర్లు, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వెబ్ : భాషిపాక మహేందర్

- జవహర్‌నగర్‌లో ఎస్‌ఐఆర్ కార్యక్రమం పరిశీలన



**ఆదాబ్ సైబరాబాద్ , జవహర్‌నగర్:** జవహర్‌నగర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్‌ఐఆర్) కార్యక్రమాన్ని మేడ్చల్--మల్కాజ్‌గిరి డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ పరిశీలించారు. ఎస్‌ఐఆర్ ఇన్‌చార్జి గజ్జల కాంతంతో కలిసి బూత్ స్థాయిలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ పనులను పరిశీలించి, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో నమోదయ్యేలా ఇంటింటికీ వెళ్లి పరిశీలనలు చేపట్టాలని పార్టీ నాయకులు, బీఎల్‌ఏలు, కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# "నాజ్ ది ఎలైట్ కార్ స్టూడియో" ప్రారంభం

## ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**ఆదాబ్ సైబరాబాద్, కుత్బుల్లాపూర్ :** మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ బౌరంపేట్ చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన "నాజ్ -- ది ఎలైట్ కార్ స్టూడియో" షాపును ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా షాప్ యజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేసిన ఆయన, సంస్థ మరింత అభివృద్ధి చెందుతూ వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షించారు.అనంతరం ప్రగతి నగర్‌లోని నాన్ కన్వెన్షన్‌లో ఆర్.కే. ట్రావెల్స్ అధినేత చంద్రమౌళి గారి 75వ జన్మదిన వేడుకల్లో పాల్గొని, ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో మరెన్నో సంవత్సరాలు సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# పీఎంఓఎస్ సమస్య ఉన్న మహిళల్లో కనిపించే లక్షణాలు ఇవే.. దీన్నుంచి బయట పడాలంటే ఏం చేయాలి..

పాలీఎండోక్రైన్ మెటబాలిక్ ఓవేరియన్ సిండ్రోమ్ గతంలో పాలీసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ పిలిచే ఈ పరిస్థితి, సంతానోత్పత్తి వయస్సులో ఉన్న మహిళలను ప్రభావితం చేసే ఒక హార్మోన్ల సంబంధిత సమస్య. ఇందులో నెలసరి సక్రమంగా రాకపోవడం, ఆండ్రోజెన్ (పురుష హార్మోన్లు) స్థాయిలు పెరగడం, అండాశయాల్లో చిన్న చిన్న సిస్టులు ఏర్పడటం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అంతేకాకుండా బరువు పెరగడం, గర్భం దాల్చడంలో ఇబ్బందులు, ముఖం లేదా శరీరంపై అధిక రోమాలు పెరగడం, మొటిమలు వంటి సమస్యలు కూడా కనిపిస్తాయి.ౠమీూ ఉన్న మహిళల్లో టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం గణనీయంగా ఎక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. దీనికి ప్రధాన కారణం ఇన్సులిన్ రెసిస్టెన్స్. అంటే శరీర కణాలు ఇన్సులిన్‌కు సరిగా స్పందించకపోవడం. సాధారణంగా ఇన్సులిన్ రక్తంలోని గ్లూకోజ్‌ను కణాల్లోకి చేర్చి శక్తిగా మార్చడంలో సహాయపడుతుంది. కానీౠమీూలో కణాలు ఇన్సులిన్ ప్రభావానికి స్పందించకపోవడంతో రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగే ప్రమాదం ఉంటుంది.ఇన్సులిన్‌కు కణాలు స్పందించవు..
ౠమీూలో శరీర కణాలు ఇన్సులిన్‌కు తగిన విధంగా స్పందించకపోవడం వల్ల గ్లూకోజ్‌ను శక్తిగా ఉపయోగించలేవు. దీంతో రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి ప్యాంక్రియాస్ (క్లోమగ్రంథి) మరింత ఎక్కువ ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయాల్సి వస్తుంది. ఈ పరిస్థితి దీర్ఘకాలం కొనసాగితే చివరికి టైప్ 2 డయాబెటిస్‌కు దారితీసే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ౠమీూలో కనిపించే హార్మోన్ల అసమతుల్యత కూడా మధుమేహ ప్రమాదాన్ని పెంచుతుంది.



ముఖ్యంగా ఆండ్రోజెన్ హార్మోన్లు అధికంగా ఉండటం వల్ల శరీర జీవక్రియ దెబ్బతిని ఇన్సులిన్ రెసిస్టెన్స్ మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంటుంది. బరువు పెరగడం లేదా ఊబకాయం కూడాౠమీూతో ముడిపడి ఉండే ప్రధాన సమస్య. అధిక బరువు ఇన్సులిన్ రెసిస్టెన్స్‌ను మరింత పెంచి మధుమేహం వచ్చే అవకాశాన్ని ఎక్కువ చేస్తుంది. అలాగే ౠమీూలో శరీరంలో ఇన్‌ఫ్లమేషన్ (వాపు) స్థాయిలు కూడా అధికంగా ఉండటం వల్ల జీవక్రియపై ప్రతికూల ప్రభావం పడుతుంది.మెటబాలిక్ సిండ్రోమ్ ప్రమాదం..ౠమీూ వల్ల మెటబాలిక్ సిండ్రోమ్ వచ్చే ప్రమాదం కూడా పెరుగుతుంది. ఇది రక్తపోటు, కొవ్వు పదార్థాల అసమతుల్యత, రక్తంలో చక్కెర పెరగడం వంటి సమస్యల సమాహారం. ఈ పరిస్థితి గుండె జబ్బులు, పక్షవాతం, టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని మరింత పెంచుతుంది. ఇన్సులిన్ రెసిస్టెన్స్ కారణంగా ప్యాంక్రియాస్ నిరంతరం ఎక్కువ ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయాల్సి రావడంతో కాలక్రమేణా అది అలసిపోతుంది. చివరికి అవసరమైనంత ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయలేక రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగి టైప్ 2 డయాబెటిస్ అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది.ౠమీూ ఉన్న మహిళల్లో అసాధారణ కొలెస్ట్రాల్ స్థాయిలు, రక్తపోటు వంటి ఇతర జీవక్రియ సమస్యలు కూడా తరచూ కనిపిస్తాయి. ఇవి మధుమేహంతోపాటు గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని కూడా పెంచుతాయి.ఆరోగ్యకరమైన జీవనశైలి అవసరం..అయితే సరైన ఆహారం, జీవనశైలి మార్పుల ద్వారా ౠమీూ నుంచి మధుమేహానికి దారితీసే ప్రమాదాన్ని చాలా వరకు తగ్గించవచ్చని నిపుణులు చెబుతున్నారు. తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ (+×) కలిగిన, పీచు పదార్థాలు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం మంచిది. కినోవా, ఓట్స్, పప్పుధాన్యాలు, ఆకుకూరలు, పీచు ఎక్కువగా ఉండే కూరగాయలు వంటి ఆహారాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. తెల్ల బ్రెడ్, మిఠాయిలు, చక్కెర పానీయాలు, ప్రాసెస్డ్ ఫుడ్స్‌ను తగ్గించడం అవసరం. కార్బోహైడ్రేట్లతోపాటు ఆరోగ్యకరమైన కొవ్వులు లేదా ప్రోటీన్ ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర ఒక్కసారిగా పెరగకుండా ఉంటుంది.వ్యాయామం చేయాలి..క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం కూడా చాలా ముఖ్యం. వారానికి కనీసం రెండు రోజులు బలం పెంచే వ్యాయామాలు (స్ట్రెంగ్త్ ట్రైనింగ్), అలాగే వారానికి 120 నుంచి 150 నిమిషాల పాటు వేగంగా నడక, సైక్లింగ్ లేదా ఇతర కార్డియో వ్యా యామాలు చేయడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగ ుపడుతుంది. శరీర బరువులో కేవలం 5 నుంచి 10 శాతం తగ్గినా జీవక్రియ ఆరోగ్యంలో గణనీయమైన మెరుగుదల కనిప ిస్తుందని నిపుణులు చెబుతున్నారు. రక్తంలో చక్కెర స్థాయిలను క్రమం తప్పకుండా తీసుకోవడం అవసరం.

# జవహర్‌నగర్‌లో ఎస్‌ఐఆర్ కార్యక్రమం పరిశీలన



**ఆదాబ్ సైబరాబాద్ , జవహర్‌నగర్:** జవహర్‌నగర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్‌ఐఆర్) కార్యక్రమాన్ని మేడ్చల్--మల్కాజ్‌గిరి డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ పరిశీలించారు. ఎస్‌ఐ ఆర్ ఇన్‌చార్జి గజ్జల కాంత ంతో కలిసి బూత్ స్థాయిలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ పనులను పరిశీలించి, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో నమోదయ్యేలా ఇంటింటికీ వెళ్లి పరిశీలనలు చేపట్టాలని పార్టీ నాయకులు, బీఎల్‌ఏలు, కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సోమవారం, జులై 27, 2026
TGTEL/26/A4985
ఆదాబ్ సైబరాబాద్
ADAAB CYBERABAD



## రాజగోపాల్ రెడ్డి వైఖరితో మునుగోడు రైతులకు నష్టం కూసుకుంట్ల



**చండూరు:** మునుగోడు నియోజకవర్గంలోని ప్రతి ఎకరానికి సాగునీరు అందించడమే తమ లక్ష్యం అని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యవహార శైలి వల్ల నియోజకవర్గ రైతులకు న్యాయం జరగడం లేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ వల్ల నియోజకవర్గం ఎడారిగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం చండూరు పట్టణ కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.. డిండి నీటి పంపకాల్లో మునుగోడుకు రావాల్సిన నీటిని 440 అడుగుల వద్ద రెగ్యులేటర్ పెట్టి 436 అడుగుల వద్ద మోటర్లు బిగించి మహబూబ్‌నగర్‌కు నీటిని తీసుకుపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా బహిరంగంగా మునుగోడు నియోజకవర్గం ఎడారి చేయడానికి చేస్తున్న ప్రయత్నాలను చూస్తూ కూర్చోవడం తప్ప ఏం చేస్తున్నావని రాజగోపాల్ రెడ్డిని ప్రశ్నించారు. 436 అడుగుల వద్ద రెగ్యులేటర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో నీటి పంపకాల్లో అన్యాయం జరుగుతోందని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. మునుగోడు రైతుల అవసరాలకు కేటాయించిన నీటి వాటాను సరిగా అమలు చేయాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే మౌనం వహిస్తున్నారని, దీని వల్ల మునుగోడు భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని చెప్పారు. ఈ ప్రాజెక్టు ద్వారా మునుగోడు, దేవరకొండ ప్రాంతాలకు సాగునీరు, తాగునీరు అందించాలన్న లక్ష్యం ఉన్నప్పటికీ అమలు నెమ్మదిగా సాగుతోందని ఆయన ఆరోపించారు. ఏదుల నుంచి డిండి ప్రాజెక్టుకు నీళ్లు ఇవ్వద్దని సీఎం రేవంత్ రెడ్డికి మహబూబ్‌నగర్ కు చెందిన ఎమ్మెల్యేలు లేఖ ఇచ్చి ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. కానీ ఇక్కడ ఉన్న మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి దీనిని అడ్డుకోవాల్సింది పోయి ఎక్కడెక్కడో తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. ఉత్తమ్‌కుమార్ రెడ్డిని కలిసి మాట్లాడానని ఉత్త మాటలు చెబుతున్న రాజగోపాల్ రెడ్డి ఇకనైనా మీ ఉత్త మాటలు కట్టిపెట్టి ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి డిండి ప్రాజెక్టు నుండి నీళ్లు తీసుకువచ్చే విధంగా ప్రయత్నాలు చేయాలని సూచించారు. రాజగోపాల్ రెడ్డి తన వ్యక్తిగత ఉనికి కోసం ఆరాటంకోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన వ్యక్తిగత ఉనికి కోసం ఆరాటపడుతున్నాడే తప్ప మునుగోడుకు సాగు, తాగు నీటిని తీసుకురావాలనే ఆలోచన ఆయనకు కొంచెం కూడా లేదని కూసుకుంట్ల విమర్శించారు. కూటిలో రాయి తీయలేనోడు.. ఏటిలోరాయి తీసిన చందంగా మునుగోడు అభివృద్ధికి నిధులు తీసుకురావాల్సింది పోయి ఇక్కడ ఉన్న నిజమైన కార్యకర్తలు పట్టించుకోకుండా ఎక్కడో నకిరేకల్, తుంగతుర్తి నియోజకవర్గం వెళ్లి నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలను ఈ నియోజకవర్గాలలో పట్టించుకోవడంలేదని అరుస్తున్నాడని మండిపడ్డారు. ముందు నీ ఇల్లు సక్కపెట్టుకొని ఇతరులను అనాలి అని హితవు పలికారు. మునుగోడు నియోజకవర్గం లో నిజమైన కార్యకర్తలను పట్టించుకోకుండా, వారికి పదవులు ఇవ్వకుండా, వందల కోట్ల కాంట్రాక్టర్ల కోసం ధనార్జన ధ్యేయంగా పార్టీలు మారుతూ నీ వెంబడి ఏ పార్టీ మారితే ఆ పార్టీలోకి వచ్చిన వారికి మాత్రమే పదవులు ఇస్తూ నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు అన్యాయం చేశావని మండిపడ్డారు. ఒక బాధ్యతాయుతమైన రాజ్యాంగ బద్ధమైన ఎమ్మెల్యే పదవిలో ఉండి సహచర దళిత ఎమ్మెల్యేలను చులకన చేసి మాట్లాడినందుకు తక్షణమే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

### విద్యార్థులు కణకణమండే అగ్గిరవ్వలు వారిని రెచ్చగొట్టవద్దు
## బీజేపీ నాయకులకు దాసోజు హితవు



**హైదరాబాద్:** గతంలో ఎన్నడూ లేని విధంగా ఢిల్లీలో విద్యార్థి ఉద్యమం జరిగిందని బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ తెలిపారు. జంతర్‌మంతర్ వద్ద విద్యార్థి, యువజన విప్లవ జ్వాలను చూశామని అన్నారు. విద్యార్థి ఉద్యమ జ్వాలలు కశ్మీర్ నుంచి కన్యాకుమారి వంకు సునామీలా పాకిందని అన్నారు. విద్యార్థులంతా ఏకం కావడంతో ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయక తప్పలేదని తెలిపారు.

హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో దాసోజు శ్రవణ్ మీడియాతో మాట్లాడుతూ.. నీట్ లీకేజీపై విద్యార్థులు పోరాటం చేస్తే బురదజల్లే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. సామాజిక మాధ్యమాల్లో ఉద్యమకారులపై బీజేపీ నేతలు అవకాలు, చవాకులు పేలారని విమర్శించారు. వారిని దేశద్రోహులు అని.. బంగ్లాదేశ్, పాకిస్థాన్ ఫండింగ్ చేస్తోందని చిల్లరగా మాట్లాడారని అన్నారు. కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందేనని, నీట్ పేపర్ లీక్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు పోరాడారని తెలిపారు. ప్రజాస్వామ్య, రాజ్యాంగబద్ధంగా విద్యార్థులు విజయం సాధించారని అన్నారు. విద్యార్థి ఉద్యమంపై బండి సంజయ్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు సరికావని దాసోజు శ్రవణ్ అన్నారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డికి విద్యార్థుల బాధలు అర్థంకాక నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. బీజేపీ నేతలు అనవసరమైన మాటలతో విద్యార్థులను రెచ్చగొడుతున్నారని చెప్పారు. నిరసనకారులు పాకిస్తాన్ ప్రేరేపితులని బురదజల్లే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ విద్యావ్యవస్థను సంస్కరించిందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారని తెలిపారు. ఆందోళనకారులకు నిరసన తెలిపే హక్కు లేదని, నిరసన తెలిపితే కాల్చిచంపాలని అన్నాడని మండిపడ్డారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డికి పరీక్ష పత్రం లీకైతే తలెత్తే సమస్యలపై అవగాహన లేదని తెలిపారు. విద్యార్థులు కాల్చివేతలకే అర్హులైతే వారితో ఎందుకు చర్చలు జరిపారని ప్రశ్నించారు. విద్యార్థులు కణకణమండే అగ్గిరవ్వలు అని.. వారిని రెచ్చగొట్టవద్దని సూచించారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగ స్ఫూర్తితో విద్యార్థులు పొలికేక పెట్టారని అన్నారు. సౌదీ అరేబియాలో ఇలాంటిది జరిగితే రాళ్లతో కొట్టి చంపుతారని అన్నారు. నీట్ పేపర్ లీక్‌తో దాదాపు 40 మంది విద్యార్థులు ఆత్మబలిదానాలు చేసుకున్నారని దాసోజు శ్రవణ్ తెలిపారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎంతో మానసిక క్షోభ అనుభవించారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బండి సంజయ్ మాట్లాడారని ధ్వజమెత్తారు. జంతర్‌మంతర్‌లో విద్యార్థులు లేవనెత్తే ప్రశ్నలకు సమాధానం చెప్పాలని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ అన్నాడని తెలిపారు. ఢిల్లీలో దీక్ష, హైదరాబాద్‌లో విద్యార్థుల ఆక్రోశం నీట్ పేపర్ లీక్‌పైనే కాదు.. ఏళ్ల తరబడి అణచివేతపై పాలకులను నిలదీస్తున్నట్లుగా అర్థమవుతోందని అన్నారు. పాలనలో ఉన్న లోపాలను విద్యార్థులు ఎత్తి చూపినట్లు తెలుస్తోందని చెప్పారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బండి సంజయ్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. విద్యార్థులకు వారు భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## పెద్ది సుదర్శన్ రెడ్డిని కాపాడిన డాక్టర్ మమతపై హరీశ్‌రావు ప్రశంసలు




**హైదరాబాద్:** నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రాణాలు కాపాడటానికి డాక్టర్ మమతారెడ్డి ఎంతో కృషి చేశారని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ప్రశంసించారు. అంకితభావంతో పనిచేసి ప్రాణాలు కాపాడిన మమతారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గుండె ఆగిపోయినప్పటికీ ఏ మాత్రం వెనుకడుగు వేయకుండా అనేక దఫాలుగా సీపీఆర్ చేసి, ఆశ వదులుకోకుండా గుండె లయను డాక్టర్ మమతారెడ్డి పునరుద్ధరించారని హరీశ్‌రావు తెలిపారు. ఎంతో ఒత్తిడిలోనూ అసాధారణమైన నైపుణ్యాన్ని, ధైర్యాన్ని నిబద్ధతను ప్రదర్శించారని పేర్కొన్నారు. డాక్టర్ మమతారెడ్డి అందించిన సేవలు ఎంతోమంది స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని చెప్పారు. పెద్దిసుదర్శన్ రెడ్డి అన్న త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

**9సార్లు నిర్విరామంగా సీపీఆర్ చేసి బతికించిన మమతారెడ్డి**

పెద్ది సుదర్శన్ రెడ్డిని కాపాడటంలో డాక్టర్ మమతా రెడ్డి అసమాన ధైర్య సాహసాలను ప్రదర్శించారనే చెప్పాలి. హార్ట్ ఎటాక్‌తో అత్యంత విషమ పరిస్థితుల్లో ఉన్న పెద్ది సుదర్శన్ రెడ్డిని తన పట్టుదలతో శ్రమించి కాపాడారు. గుండెపోటుతో ఇవాళ ఉదయం హన్మకొండలోని రోహిణి ఆస్పత్రిలో చేరిన పెద్ది సుదర్శన్‌రెడ్డికి మమతా రెడ్డి ఎమర్జెన్సీ చికిత్స అందించారు.

ఆయన ప్రాణం కాపాడటానికి తీవ్రంగా శ్రమించారు. ఏకధాటిగా ఎనిమిది సార్లు సీపీఆర్ చేశారు. ఎలాంటి స్పందన లేకయినప్పటికీ వెనక్కితగ్గకుండా గుండె నిబ్బరంతో మళ్లీ ప్రయత్నించారు. చివరకు 9వ సారికి సీపీఆర్ సక్సెస్ అయ్యింది. గుండె లయ కొట్టుకోవడం మొదలైంది. దీంతో ఎమర్జెన్సీ చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం సికింద్రాబాద్ యశోద ఆస్పత్రికి తరలించారు.

## కేంద్ర విద్యాశాఖ నూతన మంత్రిగా ప్రహ్లాద్ జోషి బాధ్యతల స్వీకారం



**కర్ణాటక:** కేంద్ర విద్యాశాఖ నూతన మంత్రిగా సీనియర్ నేత ప్రహ్లాద్ జోషి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. దేశవ్యాప్తంగా విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో ధర్మేంద్ర ప్రధాన్ శనివారం కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేశారు. నీట్ పేపర్ లీక్ నేపథ్యంలో 36 రోజులుగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థుల నిరసనలతో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ పరిస్థితుల దృష్ట్యా తాను ప్రధాని నరేంద్ర మోదీకి రాజీనామా సమర్పించినట్లు ధర్మేంద్ర ప్రధాన్ 'ఎక్స్' వేదికగా ప్రకటించారు. ఆయన రాజీనామా చేసిన కాసేపట్లోనే ప్రహ్లాద్ జోషికి ఈ కీలక శాఖను అప్పగించారు. నేడు బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రహ్లాద్ జోషి సోషల్ మీడియాలో స్పందించారు. 'కేంద్ర విద్యాశాఖ మంత్రిగా ఈరోజు బాధ్యతలు స్వీకరించాను. నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు. వినయంతో, కర్తవ్య నిష్టతో ఈ బాధ్యతను స్వీకరిస్తున్నాను' అని పేర్కొన్నారు.

కర్ణాటక కు చెందిన ప్రహ్లాద్ జోషి ధార్వాడ్ లోక్‌సభ స్థానం నుంచి ఐదుసార్లు ఎంపీగా గెలుపొందారు. గతంలో పార్లమెంటరీ వ్యవహారాలు, బొగ్గు, గనుల శాఖల మంత్రిగా పనిచేశారు. 2024 ఎన్నికల అనంతరం వినియోగదారుల వ్యవహారాలు, పునరుత్పాదక ఇంధన శాఖలను నిర్వహించారు.

## కర్ణాటక అక్రమ ప్రాజెక్టులు అడ్డుకోకపోతే మనకు నీళ్లుండవు శ్రీనివాస్ గౌడ్ ఆవేదన



**కర్ణాటక:** తుంగభద్రపై అక్రమంగా డ్యామ్‌లు కడుతున్నారని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కృష్ణా, భీమా ప్రాజెక్టుల నీళ్లు రాకుండా అడ్డుకుంటున్నారని తెలిపారు. ఫ్యూచర్‌లో తెలంగాణకు నీళ్లు వచ్చే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణా, భీమా నదులపై కర్ణాటక కడుతున్న అక్రమ ప్రాజెక్టుల సందర్శనకు మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, నిరంజన్ రెడ్డి నేతృత్వంలో బీఆర్‌ఎస్ బృందం వెళ్లింది. కర్ణాటకలోని గూడూరు వద్ద కృష్ణానదిపై అక్రమంగా ఏర్పాటు చేసిన హైడ్రాలిక్ గేట్లను పరిశీలించింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. కర్ణాటకలోని ప్రాజెక్టులన్నీ పూర్తిగా నిండిపోయాయని తెలిపారు. తెలంగాణలో నీళ్లు లేక భూములు ఎండిపోతున్నాయని పేర్కొన్నారు. తుంగభద్రలో సిల్ట్ తీయక పూడికతో నిండిపోయిందని చెప్పారు. శ్రీశైలం నుంచి ఎప్పుడైనా నీటిని లిఫ్ట్ చేసుకోవచ్చన్నారు. ఇరిగేషన్ శాఖకు సలహాదారుడిగా తెలంగాణ ద్రోహిని నియమించారని రేవంత్ సర్కార్‌పై శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు. పాలమూరు -- రంగారెడ్డి ప్రాజెక్టు 10 శాతం పనులు పూర్తి చేయట్లేదని అన్నారు.

అక్రమ ప్రాజెక్టులు అడ్డుకోకపోతే మనకు నీళ్లు ఉండవని చెప్పారు. హైడ్రాలిక్ గేట్లు పెట్టి చుక్క నీరు రాకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హైడ్రాలిక్ గేట్లు వెంటనే తీసేయాలని డిమాండ్ చేశారు. పాల మూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి కాకపోతే పాలమూరు ఎండిపోతుందని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. నీళ్లు వదలకపోతే పాలమూరు ప్రజలు చూస్తూ ఊరు కోరని అన్నారు. తుంగభద్ర డ్యాంలో తెలంగాణకు కూడా హక్కు ఉందని పేర్కొన్నారు. కనీసం నాలుగు టీఎంసీల నీటిని కిందకు వదలాలని డిమాండ్ చేశారు.

## సైనికుల త్యాగం మరువలేనిది

**మంచిర్యాల :** కార్గిల్ యుద్ధంలో మృతి చెందిన సైనికుల త్యాగాలు మరులేనివని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అన్నారు. కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా ఆదివారం పట్టణంలోని బెల్లంపల్లి చౌరస్తా వద్ద సైనికులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైనికుల శౌర్యం, త్యాగం, దేశంపట్ల వారి అచంచలమైన నిబద్ధతను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మేయర్ ధర్ని మధూకర్, కార్పొరేటర్ చింతపండు శ్రీనివాస్, నాయకులు సల్ల మహేష్, రమణ పాల్గొన్నారు.

**అమర జవాన్ల త్యాగాలను మర్చిపోలేం**

దేశ భద్రత కోసం ప్రాణార్పించిన అమర జవాన్ల త్యాగాలను మర్చిపోలేమని లయన్స్ క్లబ్ జోనల్ చైర్‌పర్సన్ లయన్ మాదంశెట్టి మల్లిఖార్జున్, మండల అధ్యక్షుడు కోండు రామన్న పేర్కొన్నారు. మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం కార్గిల్ విజయ్ దీవస్‌ను పురస్కరించుకొని మ్యాదరిపేటకు చెందిన విశ్రాంత ఆర్మీ జవాన్లు కుమ్మరి కిరణ్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్‌మాజీ అధ్యక్షుడు అన్నం సత్యనారాయణ, కొండు జనార్ధన్, ఉపాధ్యక్షుడు బొలిశెట్టి రమేష్, సభ్యులు శేఖర్, రమేష్, శ్రీనివాస్, లక్ష్మణ్ పాల్గొన్నారు

## సర్ ప్రక్రియలో భాగస్వాములు కావాలి



**జైనూర్ :** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సర్ ప్రక్రియలో బీఎల్‌ఏలతో కలిసి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భాగస్వాములు కావాలని డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ అన్నారు. మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తలతో ఏర్పాటు చేసినస సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. సర్ ప్రక్రియపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ నమోదు ప్రక్రియ పూర్తి చేసుకునేలా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి సహకారం అందించాలన్నారు. అదేవిధంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన మార్గదర్శకత్వం ఇవ్వాలన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మండల స్థాయిలో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ ప్రక్రియ పురోగతిని పరిశీలించాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కాంగ్రెస్ శ్రేణులందరూ ముందుండాలని ఆమె సూచించారు. గ్రామ స్థాయి నుంచి పార్టీ పటిష్ఠం కోసం నాయకులు కృషి చేయాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, సర్పంచుల సంఘం నూతన అధ్యక్షుడు షేక్ రషీద్, మడావి మనోహర్, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ ముకీద్‌లను డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ, పార్టీ నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమెత విశ్వనాథ్, మాజీ వైస్ ఎంపీపీ చిర్లే లక్ష్మణ్, సర్పంచులు ఆత్రం అయ్యుబాయి భుజంగ్‌రావ్, తొడసం రాజేందర్, రాథోడ్ రాందాస్, డీసీసీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పెందుర్ ప్రకాష్, సీనియర్ నాయకులు మేస్రాం అంబాజీ, గేడాం గోపిచంద్, సన్‌రైస్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ షేక్ జమీల్, వసీం, షేక్ అబ్బు, రహీం, సుద్దాల శ్రీనివాస్, కనక గంగారాం, ఫెరోజ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## పొంచి ఉన్న వ్యాధుల ముప్పు



**కాగజ్‌నగర్ టౌన్ :** సీజనల్ వ్యాధులతో ప్రజలకు ప్రమాదం పొంచి ఉంది. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగినంత లేకపోయినా అప్పుడప్పుడు కురుస్తున్న చిరు జల్లులు, వర్షాలకే రోడ్లన్నీ చిత్తడిగా మారుతున్నాయి. దీనికి తోడు వ్యాధుల భయం వెంటాడుతోంది. అయినా కూడా అధికారులు పట్టించుకున్న దాఖలాలు కనిపించడం లేదు. కనీసం పారిశుధ్య చర్యలు కూడా తీసుకోవడం లేదు. జిల్లా వ్యాప్తంగా 335 గ్రామ పంచాయితీలతో పాటు కాగజ్‌నగర్, ఆసిఫాబాద్ మున్సిపాలిటీలున్నాయి. ఆయా గ్రామ పంచాయతీల్లో ఇప్పటికే వర్షాలకు రోడ్డు బురదమయంగా మారాయి. మండల, పట్టణ కేంద్రాల్లో డ్రైనేజీ వ్యవస్తగా అస్తవ్యస్తంగా మారింది. దీంతో నీరంతా రోడ్లపై నిలిచి దోమల వృద్ధికి కారణమవుతోంది. దీనికి తోడు పారిశుధ్య నిర్వహణపై అధికారులు, సిబ్బంది పట్టించుకోకపోవడంతో వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపల్‌తో పాటు ఆయా శాఖలు సమన్వయంతో పని చేస్తేనే వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయి. జిల్లాలోని 2 రెవెన్యూ డివిజన్ల పరిధిలో 434 రెవెన్యూ గ్రామాల్లో అంతటా ఇదే పరిస్థితి ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో 30 వార్డుల్లో 220 మంది పారిశుధ్య సిబ్బంది ఉన్నారు. వీరు ఆయా వార్డుల్లో 20 వాహనాలు ద్వారా పారిశుధ్య పనులు చేపడుతున్నప్పటికీ పూర్తి స్థాయిలో మెరుగుపడడం లేదని అంటున్నారు. దీంతో వర్షాలకు మున్సిపాల్టీలో దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో పాటు జిల్లాలోని కౌటాల, బెజ్జూరు, దహెగాం, సిర్పూర్ (టి), చింతలమానెపల్లి, కాగజ్‌నగర్ మండలాల్లో అధికంగా రోడ్లు చిత్తడిగా మారడంతో వాహనాలు వెళ్లలేని పరిస్థితి ఉంది.

**పారిశుధ్య నిర్వహణతోనే**

పారిశుధ్య నిర్వహణ మెరుగుపడితేనే వ్యాధుల కట్టడి సాధ్యమవుతుందని, వర్షాలు భారీగా కురిస్తే మరింత ఇబ్బందులు తలెత్తుతాయని ప్రజలు పేర్కొంటున్నారు. వెంటనే చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. కొన్ని చోట్ల సిబ్బంది కొరత ఉండడం తోడు పర్యవేక్షణ లోపంతో ఇబ్బందులు తప్పడం లేదు. చాలా చోట్ల చెత్తచెదారం రోడ్లపై వర్షం నీటితో జలమయంగా మారుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో వర్షాకాలంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. ఆయా గ్రామాల్లో ముప్పుకు ముందే బ్లీచింగ్ పౌడర్, ఇతర పారిశుధ్య పనులు చేపట్టాల్సి ఉంది. ఆసిఫాబాద్, కాగజ్‌నగర్‌లోని 50 వార్డుల్లో మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఫ్రైడే- డ్రైడే కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈసారి కూడా ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలి. సీజనల్ వ్యాధులు ప్రబలడంతో డెంగీ, డయేరియా, మలేరియా కేసులు ప్రతీ యేట నమోదు అవుతున్నాయి. తున్నారు. అలాగే ఖాళీ స్థలాల్లో, దోమలు ఆవాసాలుగా మారే ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

EDITOR PRINTER AND PUBLISHER OWNED BY BILLALPURSARA SHIVA KUMAR, PRINTING AT RIYAZ PRINTING PRESS, S NO 22-8-161, BEHIND NAYAAB HOTEL, CHATTA BAZAR, HYDERABAD, TELANGANA - 500002 AND PUBLISHED FROM H.NO: 2-1-602, TARAKARAMA NAGAR, YELLAMMABANDA, KUKATPALLY, MEDCHEL- MALKAJGIRI DIST, TELANGANA-500 072. PRGI: TGTEL/26/A4985. PHONE NO: +91 8686861338, +91 81215 50907 EMAIL : shivakumarlal@gmail.com

# వైఎస్ షర్మిలకు సర్జరీ

## ఆస్పత్రి బెడ్‌పై ఉన్న ఫొటో వైరల్



**ఆంధ్రప్రదేశ్:** కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఆసుపత్రి బెడ్ పై చికిత్స పొందుతున్న ఆమె ఫొటో ఒకటి సోషల్ మీడియా లో వైరల్ కావడంతో ఆమె ఆరోగ్య పరిస్థితిపై పార్టీ శ్రేణుల్లో, ప్రజల్లో ఆందోళన వ్యక్తమైంది. ఈ ఊహాగానాలకు తెరదించుతూ తన ఆరోగ్య పరిస్థితిపై షర్మిల స్వయంగా 'ఎక్స్ (ఠ)' వేదికగా స్పష్టత ఇచ్చా రు. తనకు పొత్తి కడుపుకు సంబంధిం చిన ఒక సాధారణ ఆపరేషన్ జరిగిందని, ప్రస్తుతం వేగంగా కోలుకుంటున్నానని తెలిపా రు.ఈ మేరకు ఆమె ఒక పోస్ట్ చేస్తూ.. 'ఇటీ వల నాకు పొత్తికడుపు ఆపరేషన్ జరిగింది. ప్రస్తుతం నేను బాగున్నా. చాలా వేగంగా కోలుకు ఒటున్నాను. ఈ విషయాన్ని మీ అంద రితో పంచుకోవడం ఎంతో సంతోషంగా ఉం ది. ఈ సమయంలో నా కోసం ప్రార్థనలు చేసి న వారికి ధైర్యం చెప్పిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. మీ ప్రేమ, ఆదరణ, ఆశీస్సులు నాకు ఎంతో బలాన్ని చ్చాయి' అని పేర్కొన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె భరోసా ఇచ్చారు.ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాధ్య తలు చేపట్టినప్పటి నుంచి షర్మిల రాష్ట్ర రాజకీయాల్లో చాలా చురుగ్గా ఉంటున్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలపై విమర్శలు చేస్తూ తంచూ వార్తల్లో నిలుస్తున్నారు. అయితే గత కొంతకాలంగా ఆమె ప్రత్యక్ష రాజకీయ కార్యక్రమాల్లో కనిపించకపోవడం చర్చనీ యాంశమైంది. ముఖ్యంగా దేశవ్యాప్తంగా 'నీట్' పేపర్ లీక్ వ్యవహారంపై నిరసనలు జరుగుతున్న సమయంలో ఆమె గైర్హాజరుపై పలువురు ప్రశ్నించారు. అయితే ఆ సమ యంలో ఆమె ట్విట్టర్ ద్వారా స్పందిస్తూనే ఉన్నారు.తాజాగా ఆమెకు సర్జరీ జరగడమే ఈ విరామానికి కారణమని స్పష్టమైంది. షర్మి ల ఏపీ కాంగ్రెస్ పగ్గాలు చేపట్టిన తర్వాత పార్టీకి కొత్త ఉత్సాహం వచ్చిందని, కార్య కర్తల్లో జోష్ పెరిగిందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ప్రస్తుతం ఆమె కోలు కుంటున్నారని, త్వరలోనే పూర్తి ఆరోగ్యంతో తిరిగి ప్ర జాక్షేత్రంలోకి, రాజకీయ కార్య క్రమాల్లోకి వస్తారని పార్టీ వర్గాలు, అభిమా నులు ఆశిస్తున్నారు. ఈ తుఫానువల్ల 410 విమానాలు రద్దయ్యాయి.

# అంతర్జాతీయ మడ అడవుల దినోత్సవం

## ఎక్స్ వేదికగా ఏపీ డిప్యూటీ సీఎంవో పోస్ట్



**అమరావతి:** మానవాళికి మడ అడవులు మొదటి రక్షణ కవచమని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎంవో స్పష్టం చేసింది. అసాధారణ పర్యావరణ మార్పుల నుంచి తీర ప్రాంత ప్రజలను అవి కాపాడతాయని పేర్కొంది. తుపానులు, పెనుగాలుల ఉధృతి, సముద్ర కోత వంటి తీవ్రమైన పరిస్థితుల నుంచి రక్షిస్తాయని తెలిపింది. మడ అడవుల పర్యావరణ వ్యవస్థ పరిరక్షణ అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా వాటి ప్రాధాన్యం, ఆవశ్యకతపై ఎక్స్ వేదికగా ఏపీ డిప్యూటీ సీఎంవో కార్యాలయం పోస్టు పెట్టింది. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 7,000 ఎకరాల మడ అడవులను పునరుద్ధరించి, అభివృద్ధి చేసినట్లు వెల్లడించింది.'మానవాళికి ప్రకృతి ప్రసాదించిన గొప్ప వరాలలో మడ అడవులు ఒకటి. అవి ఆంధ్రప్రదేశ్ సముద్ర తీరానికి సంరక్షకులు. రాష్ట్రంలో 1,053 కిలోమీటర్ల మేర సముద్ర తీర ప్రాంతం వెంబడి అసాధారణ పర్యావరణ పరిస్థితుల నుంచి రక్షిస్తున్నాయి. ముఖ్యంగా తుపానులు, పెనుగాలుల ఉధృతి, సముద్ర కోత, తీవ్రమైన వాతావరణ మార్పుల నుంచి తీరప్రాంత ప్రజల జీవనాధారాలను కాపాడుతూ మనకు మొదటి రక్షణ కవచంగా పనిచేస్తాయి. ఇవి గొప్ప సముద్ర జీవ వైవిధ్యాన్ని పోషిస్తాయి. మన తీరప్రాంత సమాజాలకు జీవనాధారాన్ని అందిస్తాయి. మడ అడవులను రక్షించడమంటే కేవలం అడవులను సంరక్షించడం మాత్రమే కాదు.. అది ప్రాణాలను కాపాడటం, పర్యావరణ భద్రతను బలోపేతం చేయడం, జీవనాధారాలను సురక్షితం చేయడం.ఆంధ్రప్రదేశ్ మహా హరిత గోడ ద్వారా మడ అడవుల సంరక్షణపై మా నిబద్ధత ఆచరణలో ప్రతిఫలిస్తోంది. గత రెండేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 7,000 ఎకరాల మడ అడవులను పునరుద్ధరించి, అభివృద్ధి చేశాం. వాతావరణ మార్పుల నుంచి ఏపీకి సహజ రక్షణ కవచాన్ని బలోపేతం చేయడానికి, మన తీరప్రాంత సమాజాలను కాపాడటానికి మా సంకల్పాన్ని పునరుద్ఘాటిస్తాం. 2026-27 సంవత్సరంలో మరో 4,000 ఎకరాలను పునరుద్ధరించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మనల్ని రక్షించే అడవులను మనం కాపాడుకుందాం.

పునరుద్ధరించిన ప్రతి మడ అడవి మన తీంప్రాంతాన్ని బలోపేతం చేస్తుంది.

# అంత్యక్రియల్లో అపశ్రుతి

## చెట్టుపైకి ఎక్కిన యువకుడు మృతి

**అల్లూరి జిల్లా:**
ఓ వృద్ధురాలి అంత్యక్రియల కోసం వచ్చిన యువకుడు అనుకోని రీతిలో మృత్యువాత పడిన ఘటన అల్లూరి సీతారా మరాజు జిల్లాలో చోటుచేసుకుంది. ఈ ఘట న హుకుంపేట మండలంలో జరిగింది. పోలీసులు వెల్లడించిన వివరాల మేరకు.. మఠం పంచాయతీ కొత్తూరుకు చెందిన దీమిని అనే వృద్ధురాలు అనారోగ్యంతో కన్నుమూసింది. దీమిని దహన సంస్కారాల కోసం కట్టెలు కావాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో మహేష్ బాబు అనే యువకుడు కర్రలు సేకరి ంచేందుకు ఊరి సమీపంలో ఉన్న మామిడి చెట్టు మీదకు ఎక్కాడు.మామిడి కొమ్మను కోస్తున్న సమయంలో అనుకోకుండా ప్రమాదవశాత్తు జారి కిందపడ్డాడు. కుటు ంబ సభ్యులు అతన్ని వెంటనే అంబు లెన్స్‌లో పాడ రు ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మరోవైపు మహేష్ బాబుకు పెళ్లై ఇదరు పిల్లలు కూడా ఉన్నారు. ఓ బాబు, పాప సంతానం.

అనారోగ్యంతో వృద్ధు రాలు.. అనుకోకుండా ఓ వ్యక్తి చనిపోవటంతో ఆ గ్రామంలో విషాదం అలు ముకుంది. మామి డి చెట్టు నుంచి పడిపోయి వ్యక్తి చనిపోవటంపై కేసు నమోదు చేసిన పోలీసులు.. దర్యా ప్తు చేస్తున్నారు.

# ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ఏపీ టీడీపీ చీఫ్



**అమరావతి:** రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతుందని ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు వెల్లడించారు. ఈ నేపథ్యంలో రేపటి (27-06-2026) నుంచి 'ఇంటింటికి తెలుగుదేశం పార్టీ' కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. మొత్తం 45 రోజుల పాటు ఈ కార్యక్రమం నిరంతరాయంగా జరుగుతుందని చెప్పారు. ఆదివారం మంగళగిరిలోని కార్యాలయంలో పార్టీ కేడర్‌ను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. రెండేళ్లలో సాధించిన అభివృద్ధి, సంక్షేమాన్ని క్షేత్రస్థాయిలో ఇంటింటికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు తీసుకెళ్లాలని సూచించారు.కేంద్ర ప్రభుత్వ సహాయం, మిత్రపక్షాల సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని స్పష్టం చేశారు. ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త ఉత్సాహంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సూపర్-6 హామీల అమలు, మహిళలు, రైతులు, యువత, విద్యార్థులకు అందిన లబ్ధిని ప్రజలకు వివరించాలని దిశానిర్దేశం చేశారు.గత ప్రభుత్వ విధ్వంసకర పాలనకు, ఎన్డీయే ప్రభుత్వ అభివృద్ధి పాలనకు మధ్య ఉన్న తేడాను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలన్నారు. ప్రజల సమస్యలు, సూచనలను నమోదు చేసి.. వాటి పరిష్కారానికి పార్టీ, ప్రభుత్వం తరఫున చర్యలు తీసుకునేలా కృషి చేయాలని పార్టీ కేడర్‌కు

# ఇంద్రకీలాద్రిపై మూడు రోజుల పాటు

## శాకాంబరీ ఉత్సవాలు సర్వం సిద్ధం ఈవో



**విజయవాడ:** ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన దుర్గమ్మ ఆలయంలో శాకాంబరీ ఉత్సవాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయని దేవాలయం ఈవో శీనా నాయక్ వెల్లడించారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఆదివారం విజయవాడలో దుర్గ గుడి పాలక మండలి చైర్మన్ బొర్రా గాంధీతో కలిసి ఈవో శీనా నాయక్ మీడియాతో మాట్లాడారు. దుర్గమ్మను ఇంటి ఆడపడుచుగా భావించి భక్తులు పండించిన మొదటి పంటను సమర్పిస్తారని చెప్పారు. ఇప్పటివరకు 12 వేల టన్నుల కూరగాయలు దాతల నుంచి వచ్చాయని పేర్కొన్నారు.అమ్మకి ఆలంకరించిన కాయగూరలతో కదంబ ప్రసాదం తయారు చేసి.. ఈ మూడు రోజులు భక్తులకు అందచేస్తామని దుర్గ గుడి ఈవో అన్నారు. మరో వైపు అమ్మవారి దర్శనం కోసం వీఐపీ తాకిడి ఉంటుందని తెలిపారు. అయినా.. సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అమ్మవారి దర్శనానికి ఏర్పాట్లు చేశామని వివరించారు.

జులై 15 నుంచి ఆషాఢ మాసం ప్రారంభమైంది. ఆషాఢ పౌర్ణమి సందర్భంగా జులై 27, 28, 29 తేదీల్లో దుర్గమ్మ దేవాలయంలో శాకంబరీ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ ఆషాఢమాసం సందర్భంగా తెలంగాణ నుంచి బోనాల సమర్పణకు ఇంద్రకీలాద్రికి భారీగా భక్తులు తరలివస్తున్నారు. దీంతో జులై 26వ తేదీ నుంచి ఇంద్రకీలాద్రిపై ప్రోటోకాల్ దర్శనాలు నిలిపివేశారు. గత ఆదివారం వేలాది మంది భక్తులు అమ్మవారి దర్శనం కోసం తరలి వచ్చారు. దీంతో నేడు (ఆదివారం) ముందస్తు జాగ్రత్తలు అధికారులు తీసుకున్నారు. ఈ రోజు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు వీఐపీల దర్శనాలను నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఘాట్ రోడ్డు వైపు ప్రైవేట్ వాహనాల రాకపోకలను పూర్తిగా నియంత్రించారు. ఈ మార్గంలో పూర్తిగా దేవస్థానం బస్సులను మాత్రమే నడుపుతున్నారు.

# రాజ్యసభకు ఎంపిక ఉపాధ్యాయ వృత్తికి

## దక్కిన గౌరవం భాష్యం రామకృష్ణ



**అమరావతి:** రాజ్యసభకు తన ఎంపిక ఉపాధ్యాయ వృత్తికి దక్కిన గౌరవమని ఎంపీ భాష్యం రామకృష్ణ అన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంతో పాటు ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఉపాధ్యాయ వృత్తికి దక్కిన అత్యున్నత గుర్తింపుగా భావిస్తున్నానని రాజ్యసభ సభ్యుడు భాష్యం రామకృష్ణ పేర్కొన్నారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు ఓపీఎస్ సాధన చారిత్రాత్మక విజయమని ఆయన అన్నారు. తనపై నమ్మకం ఉంచి రాజ్యసభకు పంపిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్‌కు ఉపాధ్యా యుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ముఖ్యంగా సీనియర్ టీచర్ల టెట్ సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని.

. ఈ విద్యా సంవత్సరంలో కొత్తగా 1.10 లక్షల మంది విద్యార్థులు ప్రభు త్వ పాఠశాలల్లో చేరడం ఇందుకు నిదర్శ నమని భాష్యం రామకృష్ణ అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులే నాణ్యమైన విద్యకు బలమైన ఆధారమని పేర్కొంటూ.. డీఎస్సీ అర్హత సాధించిన ఉపాధ్యాయులు ఉత్తమ విద్యను అందించి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిది ద్దాలని పిలుపునిచ్చారు. విద్యాశాఖను మరిం త అభివృద్ధి చేయాలనే సంకల్పంతో మంత్రి లోకేశ్ పనిచేస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలలను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలపడానికి ప్రతి ఉపాధ్యాయుడూకృషిచేయాలనికోరారు.

# నక్కపల్లి ఔషధ పరిశ్రమలకు

## కొత్త కేంద్రంగా మారుతుందా




**అనకాపల్లి జిల్లా :** పరిధిలో ప్రతిపాదిత బల్క్ డ్రగ్ పార్క్ కేవలం మరో పారిశ్రామిక ప్రాజెక్టు కాదు. దేశంలో ఔషధ ముడి పదార్థాల తయారీ సామర్థ్యాన్ని పెంచడం, దిగుమతులపై ఆధారాన్ని తగ్గించడం, ఎగుమతి అవకాశాలను విస్తరించడం వంటి జాతీయ లక్ష్యాలతో ఇది అనుసంధానమై ఉంది. ఉత్తరాంధ్ర కోణంలో చూస్తే, దీని ప్రాధాన్యం వేరే ఉంది. భారీ పరిశ్రమలకే పరిమితమైన ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థకు, విలువ ఆధారిత తయారీ రంగాలను చేర్చే అవకాశం ఇందులో ఉంది. ప్రాజెక్టు పూర్తిస్థాయిలో అమలైతే ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి, అనుబంధ పరిశ్రమలు, నైపుణ్యాభివృద్ధి వంటి రంగాల్లో దీని ప్రభావం కనిపించే అవకాశం ఉంది. అయితే ఈ తరహా ప్రాజెక్టుల విజయాన్ని కేవలం శంకుస్థాపనలతో కొలవలేం. భూసేకరణ, పర్యావరణ అనుమతులు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల ప్రవాహం, పరిశ్రమల స్థాపన... ఈ మొత్తం ప్రక్రియ పూర్తి అయినప్పుడే అసలు ఫలితం తెలుస్తుంది. ఔషధ ముడి పదార్థాల ఉత్పత్తిలో దేశీయ సామర్థ్యాన్ని పెంచే జాతీయ వ్యూహంలో భాగంగా ఈ ప్రాజెక్టును చూడాల్సి ఉంటుంది.

**పూడిమడక... గ్రీన్ హైడ్రోజన్‌తో కొత్త ఇంధన దిశ**

ప్రపంచవ్యాప్తంగా పరిశుభ్రమైన ఇంధన వనరుల వైపు అడుగులు పడుతున్న సమయంలో ఉత్తరాంధ్ర కూడా ఆ పరిణామంలో భాగస్వామి కావాలనే ప్రయత్నాలు కనిపిస్తున్నాయి. పూడిమడక ప్రాంతంలో ప్రతిపాదిత గ్రీన్ హైడ్రోజన్ హబ్ అందుకు ఒక ఉదాహరణ. గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులను కేవలం ఇంధన రంగానికి మాత్రమే పరిమితం చేయలేం. విద్యుత్ ఉత్పత్తి, ఎగుమతులు, భారీ పరిశ్రమలు, పోర్టు ఆధారిత పరిశ్రమలు, భవిష్యత్ సాంకేతికతలతో ఇవి ముడిపడి ఉంటాయి. అందువల్ల ఈ ప్రాజెక్టు విజయవంతమైతే ఉత్తరాంధ్రకు సంప్రదాయ పరిశ్రమలతో పాటు భవిష్యత్ ఇంధన ఆర్థిక వ్యవస్థలో కూడా ఒక స్థానం ఏర్పడే అవకాశం ఉంది.పూడిమడక గ్రీన్ హైడ్రోజన్ హబ్ సుమారు రూ. 1.85 లక్షల కోట్ల పెట్టుబడి, 20 పునరుత్పాదక శక్తి ఆధారం, రోజుకు 1,500 టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి లక్ష్యం వంటి వివరాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇది సాకారమయినప్పుడే ఉత్తరాంధ్ర అభివృద్ధిలో మరో మెట్టు ఎక్కినట్టు అవుతుంది.

ఈ ప్రాజెక్టు విజయవంతమైతే, ఉత్తరాంధ్ర సంప్రదాయ పారిశ్రామిక ప్రాం తం నుంచి భవిష్యత్ శుద్ధ ఇంధన ఆర్థిక వ్యవ స్థలో కూడా ఒక గుర్తింపు పొందే అవకాశం ఉంది. పోర్టులు సరుకును తరలిస్తాయి. విమానాశ్రయాలు మనుషులను అనుసంధానిస్తాయి. కానీ నాలెడ్జ్ ఎకానమీ ప్రతిభను నిలబెడుతుంది.

## బెజవాడ కనకదుర్గమ్మకు హైదరాబాద్ నుంచి బంగారు బోనం

# భక్తులకు విజ్ఞప్తి, వీఐపీ దర్శనాలు రద్దు



**హైదరాబాద్:** భాగ్యనగర్ శ్రీ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ ప్రతి ఏడాదిలాగే ఈసారి కూడా విజయవాడ కనకదుర్గమ్మకు బంగారు బోనాన్ని ఇవాళ సమర్పించనున్నారు. దాంతో ఆలయంలో భారీగా రద్దీ ఏర్పడే అవకాశం ఉంది. వారాంతంలో భక్తుల రద్దీని గమనించి, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు వీఐపీ సేవలు రద్దు చేసినట్లు ఆలయ ఈఓ ప్రకటించారు. ఆలయ అధికారులకు భక్తులు సహకారం అందించాలని ఆయన కోరారు.ఆషాఢ మాసంలో విజయవాడ ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం వద్ద ఆధ్మాతిక వైభవం నెలకొంటుంది. ఈ క్రమంలోనే ఆచారంగా వస్తున్న హైదరాబాద్ నుంచి సంప్రదాయబద్ధంగా తీసుకొచ్చే బంగారు బోనాన్ని జూలై 26న అమ్మవారికి సమర్పించనున్నారు.

భాగ్యనగర్ శ్రీ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాల యాల ఊరేగింపు కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు.

గత 16 సంవత్సరాలుగా అమ్మవారికి బోనాలు సమర్పించడం ఆచారం. భాగ్యనగర్ శ్రీ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ ప్రతి ఏడాది బంగారు బోనాన్ని తీసుకొచ్చి విజయవాడ కనకదుర్గమ్మకు సమర్పిస్తారు. ఈ బోనం సమర్పించే రోజు మాత్రం ఆలయంలో ప్రత్యేక దర్శనాలు, వీఐపీ కేటగిరి దర్శనాలు రద్దు చేస్తారు.